క్లుప్తంగా

ముగిసిన శిక్షణ శిబిరం



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గురుకుల పాఠశాలలో శనివారం వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో క్యాంపు కన్వీనర్ గోదావరి పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు 15 రోజులపాటు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని చక్కని నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు. విద్యార్థినులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సర్పంచ్ పానుగంటి రూప అన్నారు. పాఠశాల సూపరిండెంట్ మహాలక్ష్మి, క్యాంప్ ఇన్‌చార్జి లత, కోచ్ వేముల మౌనిక, మాధురి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ కమిషన్ చైర్మన్‌కు అభినందన



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా తారిక్ అన్సారీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అలాగే బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి సైతం శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు అబ్దుల్ కుద్దుస్,ముజాహిద్ బబ్బు, అక్తర్‌ఖాన్ పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో మోగిన బ్యాంక్ అలారం

ఖలీల్‌వాడి: నగరంలోని యాదగిరిబాగ్ ప్రాంతంలోగల ఓ ప్రయివేట్ బ్యాంక్ అలారం శుక్రవారం రాత్రి మోగడంతో కాలనీవాసులు భయందోళన చెందారు. ఈ బ్యాంక్ నుంచి శనివారం అర్ధరాత్రి, శనివారం ఉదయం రెండుసార్లు అలారం మోగింది. బ్యాంక్‌లో దొంగతనాలు జరిగితేనే ఆలారం మోగుతుందని కాలనీవాసులు భావించారు. శనివారం ఉదయం ఎస్సై తిరుపతి ఘటన స్థలాన్ని చేరుకున్నారు. సాంకేతిక లోపంతో అలారం మోగినట్లు ఎస్సై చెప్పారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి సన్మానం



సుభాష్‌నగర్: మంత్రి ప్రశాంత్‌రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో టీఎన్‌జీవో నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సమస్యలను వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తానని మంత్రి హామీనిచ్చారు. టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లికి చెందిన రాజేందర్ ఇటీవల మరణించాడు. డిగ్రీ చదువుతున్న అతడి కొడుకు చదువు ఆగిపోకుండా శనివారం రాజేందర్ భార్యకు రూ.5వేలు ఆర్థిక సాయంను పద్మశాలి మహిళా సేవా సంఘం సభ్యులు అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, ప్రతినిధులు విజయ, సుధ, రుక్మిణి పాల్గొన్నారు.

రేపటిలోగా సీవోఈ విద్యార్థులు రిపోర్ట్ చేయాలి

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ) సీవోఈకు ఎంపికైన విద్యార్థినులు ఈ నెల 8లోపు రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి గానూ సీవోఈ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఇట్టి ఫలితాలను సొసైటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని తెలిపారు. అలాట్‌మెంట్ కాపీతో పాటు అందులో సూచించిన ధృవీకరణ పత్రాలతో కళాశాలలో రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

వసంత్‌నగర్‌లో నూతన పార్కు

- రూ.20లక్షల నిధులతో శరవేగంగా సాగుతున్న నిర్మాణ పనులు



పార్కులో కొనసాగుతున్న పనులు



వసంత్‌నగర్‌లోని నూతన పార్కు ప్రవేశ ద్వారం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 41వ డివిజన్‌లో వసంత్‌నగర్‌లోని నూతన పార్కు మంజూరు అవగా.. నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పార్కు కోసం రూ.20లక్షల నిధులతో 2వేల గజాల మున్సిపాలిటీ స్థలంలో పనులు చేపట్టారు. ఇప్పటికే ఓ కాంట్రాక్టర్ రూ. 15లక్షలతో చుట్టూ కాంపౌండ్ వాల్‌కు సంబంధించి ఇనుప జాలీలు ఏర్పాటు చేశారు. ప్రహరీ సైతం నిర్మిస్తున్నారు. పార్కుకు ద్వారం పనులు జరుగుతున్నాయి. అయితే పనులు పూర్తి చేయకుండానే మధ్యలో ఆపేసినట్లు తెలిపారు. అలాగే మరో రూ. 4లక్షల 30వేల రూపాయలతో పార్కులో వాకింగ్ ట్రాక్ పనులు మరో కాంట్రాక్టర్ ద్వారా పనులు జరుగుతున్నాయి. ఇట్టి పనులు అత్యంత వేగంగా పూర్తి చేయనున్నారు.

పార్కు స్థలం కబ్జాపై ఫిర్యాదు..

పార్కులో 2వేల గజాల భూమిలో 96 గజాల భూమి కబ్జాకు గురైంది. కొంతమంది అక్రమార్కులు పత్రాలు సృష్టించుకొని 96 గజాల భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు ఇదే విషయమై స్థానిక కార్పొరేటర్, ప్రజలు పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు, అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు. ఈ భూమి విషయంలో అధికారులు స్పందించాలని లేకుంటే పోరాటాలు చేస్తామని, కార్పొరేటర్, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

> **అధికారులు స్పందించాలి..**
> వసంత్‌నగర్‌లో పార్కు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కానీ పార్కు స్థలంలోని 96గజాల భూమి కబ్జా గురైంది. దీనిపై అధికారులు స్పందించాలి. లేకుంటే పోరాటాలు చేస్తాం.
> –బూరుగుల ఇంద్రవినోద్‌కుమార్, 41వ డివిజన్ కార్పొరేటర్

అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వండి





ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న సర్పంచ్ గంగదాసు.. ఎమ్మెల్యేను కలిసిన యువ హీరో విరాజ్ రెడ్డి

సిరికొండ: మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు సర్పంచ్ గద్దల గంగదాసు కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను ఆయన కలిసి వివిధ పనుల గురించి తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ నుంచి చిన్న వాల్గోట్ వైపు వెళ్లే రోడ్డు నిర్మాణం, గిర్ని చౌరస్తా వద్ద బస్టాండ్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఉపసర్పంచ్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఇందల్వాయి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గోపాల్, సీనియర్ నాయకులు ఆరటి రఘు విన్నవించారు. ఈమేరకు వారు హైదరాబాద్‌లో శనివారం ఎమ్మెల్యేను కలిసి, సమస్యను విన్నవించారు. రూ.5 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్ తేలు విజయ్, సభ్యులున్నారు.

'గార్డ్' చిత్రం వీక్షించిన ఎమ్మెల్యే..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామానికిచెందిన యువ హీరో విరాజ్‌రెడ్డి నటించిన 'గార్డ్' చిత్రాన్ని హైదరాబాద్‌లో శనివారం రివ్యూ ఈవెంట్‌లో టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సమేతంగా పాల్గొని చిత్రాన్ని వీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువ హీరో విరాజ్‌రెడ్డిని ప్రోత్సహించాలని కోరారు. చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, తదితరులు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి





మోపాల్‌లో సమ్మెలో పాల్గొన్న కారోబార్లు, సిబ్బంది.. జక్రాన్‌పల్లిలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ, పంచాయతీ కారోబార్లు, సిబ్బంది మండలకేంద్రంలో చేపట్టిన సమ్మె శనివారం రెండోరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా అధ్యక్షుడు నందు మాట్లాడుతూ.. జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని, సిబ్బందికి కనీస వేతనం రూ.15,500, కారోబార్లకు రూ.21,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ నిధుల నుంచి కాకుండా నేరుగా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీ కారోబార్‌లు, సిబ్బంది సమ్మె నిర్వహించారు. సమ్మెకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ రూరల్ కన్వీనర్ పాట్కురి తిరుపతిరెడ్డి మద్దతు తెలిపారు. సిబ్బంది సమీర్‌కుమార్, సంతోష్, శ్రీకాంత్, భానుచందర్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా టీఎస్ఆర్‌జేసీ పరీక్ష

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో శనివారం టీఎస్ ఆర్‌జేసీ సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు 5,756 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 4,972 మంది హాజరయ్యారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

సుభాష్‌నగర్: తమను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నగరంలో చేపట్టిన సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలన్నారు. మరణించిన జేపీఎస్‌ల కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం చేయాలని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలన్నారు. మహిళా కార్యదర్శులు సమస్యలను చేతికి మెహిందీగా పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలియజేశారు. అంతకుముందు ప్లకార్డులు ప్రదర్శించారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె





డిచ్‌పల్లిలో సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. ధర్పల్లిలో నిరసన తెలుపుతున్న వీవోఏలు

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వీవోఏలు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. ఈసందర్భంగా వీవోఏలు ప్రభుత్వ తీరును నిరసిస్తూ, మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణ చర్యగా స్పందించి తమ డిమాండ్లను అంగీకరించాలన్నారు. పలు మండలాల్లో వీవోఏల సమ్మెకు వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు.



సిరికొండలో సమ్మెకు మద్దతిస్తున్న ఏపీఎం సీసీలు

వికసించిన 'మే' పుష్పం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్‌నగర్‌లోని సేర్ల దయానంద్–భాగ్యలక్ష్మీ గృహంలో శనివారం మే పుష్పం వికసించింది. దీనిని ఎడారి పుష్పమంటారని, మే నెలలో మాత్రమే వికసిస్తుందని వారు తెలిపారు. ఈ పుష్పాన్ని చూడడానికి కాలనీప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

బిర్యానీలో బొద్దింక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఓ హోటల్‌లో ఓ వ్యక్తి ఆర్డర్ చేసిన బిర్యానీలో బొద్దింక వచ్చింది. దీంతో ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరలయింది. ఈ నెల 5న రాత్రి హోటల్‌లో బిర్యానీ తినడానికి వెళ్లిన ఓ కుటుంబానికి, బిర్యాని తింటుండగా బొద్దింక వచ్చింది. ఇది చూసిన వారు అవాక్కయ్యారు. వెంటనే హోటల్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. బిల్లు కట్టకుండా వెళ్లాలని నిర్వాహకులు వేడుకున్నారు. బిర్యానీ తిన్న వ్యక్తి బిల్ పేమేంట్ చేసి ఫొటోలు, వీడియోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని నగరవాసులు చర్చించుకుంటున్నారు.

యూబీఐ రీజినల్ హెడ్‌గా శంకర్ హేంబ్రామ్



నిజామాబాద్ సిటీ: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ) నిజామాబాద్ రీజినల్ హెడ్‌గా శంకర్ హేంబ్రామ్ బదిలీ వచ్చారు. ఈయన ఇప్పటి వరకు భువనేశ్వర్‌లో ఎఫ్‌జీఎంవో డిప్యూటీ జోనల్ హెడ్‌గా పనిచేస్తూ నిజామాబాద్‌కు బదిలీ అయ్యారు.

అభివృద్ధికి కేరాఫ్ ఆర్మూర్

- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- గ్రామాల అభివృద్ధి, ప్రగతిపై సమీక్ష



అంకాపూర్‌లో సమీక్ష నిర్వహిస్తున్న జీవన్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమానికి ఆర్మూర్ నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో శనివారం ఆర్మూర్, ఆలూర్ మండలంలోని ప్రజా ప్రతినిధులతో గ్రామాల వారీగా అభివృద్ధి, ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిగేలా ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. తనను ప్రజలు మూడోసారి సైతం ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఇప్పవరకు చేసిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులు, చేపడుతున్న పనుల్లో పురోగతి గురించి ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఎంపీపీ పస్క నర్సయ్య, జెడ్పీటీసీ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు పూజ నరేందర్, ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు మచ్చర్ల పూజిత కిషోర్‌రెడ్డి, దేవి శ్రీనివాస్‌రెడ్డి, పుట్టింటి లింబారెడ్డి, సాయన్న, సరోజ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా బౌద్ధ పూర్ణిమ ఉత్సవాలు



సుభాష్‌నగర్: నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బౌద్ధ పూర్ణిమ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. బుద్ధుడు చూపించిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని సూచించారు. నాయకులు సందీప్, శీల శ్రీనివాస్, మీసేవ శ్రీనివాస్, సుధీర్, పవర్, సాయి, వినయ్, రాజు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని వర్జన్‌తండాలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సర్పంచ్ సంగ్లు నాయక్, ఉప సర్పంచ్ సంతోష్, ఎంపీటీసీ లింగం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,350	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	4	8	క్యాప్సికం	40	60
బెండకాయ	30	50	గాజరుగడ్డ	20	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	15	30	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	15	30
వంకాయ	25	50	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	30	50
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– ఉగ్రం–10.30, విరూపాక్ష –1.15,10.35, రామబాణం –4.30, పొన్నియిన్ సెల్వన్–2– 7.25

స్క్రీన్–2– గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ– 10.30 ,10.20, పొన్నియిన్ సెల్వన్–2 –1.30, ఉగ్రం –4.40,7.25

స్క్రీన్–3 –రామబాణం–10.30,7.30,10.30, గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ–1.20,4.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ(ఇంగ్లీష్) 3.15,6.30,9.45

స్క్రీన్–2– ఉగ్రం–10.00,4.15,10.30, రామబాణం –1.10,7.25

స్క్రీన్–3–ది కేరళ స్టోరీ(హిందీ),10.00,1.00 4.00,7.00,10.00

స్క్రీన్–4– ఇంగ్లీష్ మంజు(తెలుగు) 10.00, యాదగిరి అండ్ సన్స్–1.25, అరంగేట్రం–4.00, పొన్నియిన్ సెల్వన్–2,6.50 ,10.20

దేవి	పొన్నియన్ సెల్వన్ 2
నటరాజ్	ఉగ్రం
లలితామహల్	రామబాణం
విజయ్	విరూపాక్ష

అవినీతి అంతానికే బీజేపీ కృషి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

వర్ని: దేశంలో అవినీతి అంతానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని మాజీ ఎంపీ, బీజేపీ ఉమ్మడి జిల్లా ప్రభారి బూర నర్సయ్యగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రగతి భవన్ కేంద్రంగా అవినీతికి శిక్షణ ఇస్తుంటే నియోజకవర్గంలో అవినీతి సబ్ సెంటర్ కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో రైతన్న నష్టపోతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని, పరిహారం ఇస్తానని నెలలు గడుస్తున్న పైసా కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. రైతు సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పథకంపై విచారణ చేపట్టి అవినీతి పరుల అంతం చూస్తామని అన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు బసవ లక్ష్మీ నర్సయ్య, కామారెడ్డి అధ్యక్షురాలు అరుణతార, కొత్తకొండ భాస్కర్, మాల్యాద్రి రెడ్డి, భూపాల్ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలు కోసం పోరాడాలి




బోధన్‌లో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

బోధన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. బీజేపీని మరోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకునేలా ప్రజలను చైతన్య పర్చేందుకు బీజేపీకీ హటావో, దేశ్‌కో బచావో నినాదంతో పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జీపు యాత్ర చేపట్టామని వెల్లడించారు. ఈమేరకు శనివారం పట్టణంలో నిర్వహించిన జీపుయాత్ర సభలో పద్మ మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేందుకు ప్రజలను సమాయత్తం చేసేందుకు ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని ఉమ్మడిగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. మూతపడిన బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలని, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు కంజర భూమయ్య, సుధాకర్, షేక్‌బాబు, స్వరూప పాల్గొన్నారు.

కూలీ డబ్బులు చెల్లించాలి

నందిపేట్(ఆర్మూర్): 15రోజులు కొకసారి ఉ పాధి హామీ కూలీలకు కూలీ డబ్బులు చెల్లించా లని ప్రజాపంథ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్ అన్నారు. నందిపేటలో శనివారం ఆయన ఉ పాధిహామీ కూలీల సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం చట్ట ప్ర కారం కూలీల సమస్యలు పరిష్కరించాలన్నా రు. నాయకులు రాజలింగం, దేవయ్య, దశరత్, కుశన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి



మాక్లూర్: విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉంటూ, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల ని ఎంపీపీ మాస్త ప్రభాకర్ వినియోగదారుల కు సూచించారు. మండలంలోని మదన్‌పల్లిలో శనివారం విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు విద్యుత్‌ను పొదుపుగా వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. ఏఈ గోపీ, ఏడీ అశోక్, సర్పంచ్ శంకర్‌గౌడ్, ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న, బడుగు సత్యం పాల్గొన్నారు.